


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
28-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 207

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## పెట్రోలు, డీజిల్‌పై తక్షణం వ్యాట్ తగ్గించాలి

**సీఎం రేవంత్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్**

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి మాటల గారడీలు పక్కనబెట్టి.. పెట్రోలు, డీజిల్‌పై తక్షణమే వ్యాట్ తగ్గించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన పన్ను వాటాను తగ్గిస్తే లీటర్ పెట్రోలు రూ. 100 లోపు వచ్చే అవకాశం

# ఇరాన్‌తో యుద్ధంలో మేం పూర్తిగా గెలిచాం




- హోర్ముజ్ నుంచి మా 10 నౌకలను వెళ్లనివ్వడంతోనే ఈ ఉదారత: ట్రంప్
- దాడుల వాయిదా భారీ దాడి కోసమేనా?
- ఖెష్మ్, ఖార్గ్‌ల్లో ఒక దీవి స్వాధీనానికి ప్లాన్?
- ఇరాన్‌కు టోల్ కట్టాకే ఆ నౌకలకు అనుమతి?
- హోర్ముజ్‌లో చార్జీల వసూలుకు ఇరాన్ చట్టం?
- పెంటగాన్ వద్ద మళ్లీ పెరిగిన పిజ్జా ఆర్డర్లు!

వాషింగ్టన్, మార్చి 27: ఇరాన్‌లోని కీలక విద్యుత్, ఇంధన వ్యవస్థలపై దాడులను మరో పది రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ ఆరో తేదీ రాత్రి 8 గంటల వరకు దాడులు చేయవద్దని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. "ఒప్పందం కోసం వాళ్లు వారం రోజులు సమయం చాలా మర్యాదగా అడిగారు. నేను పది రోజులు

**కంపెనీలు పరిహారం చెల్లించాలి**

## ఏఐతో ఉద్యోగం కోల్పోతే..




- పెట్రోలు, డీజిల్‌పై.. ఎక్సైజ్ సుంకం భారీగా తగ్గింపు
- వాణిజ్య ఎల్‌పీజీ సరఫరా 70 శాతం పెంపు
- ఉద్యోగాలు కోల్పోయినవారికి ప్రభుత్వపరంగా నైపుణ్య శిక్షణ
- హార్వర్డ్ కెన్నడీ స్కూల్ ఏఐ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఓపెన్ ఏఐ సంస్థ చాట్ జీపీటీని ప్రారంభించిన తర్వాత ప్రతి ఒక్కరి జీవితంలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత భాగమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ కారణంగా అనేకమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ సమస్యకు

మిగతా 2లో

## 100శాతం నష్టాన్ని కేంద్రం భరించాలి

- మొక్కజొన్న రైతును ఆదుకోండి
- ఏపీని ప్రత్యేక కేసుగా పరిగణించండి
- ధర లోటు చెల్లింపును అమలు చేయండి
- జూన్ వరకు పీడీపీ వర్తింపజేయాలి
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి సీఎం లేఖ



అమరావతి, :మొక్కజొన్న పంటకు రాష్ట్రంలో ధర పడిపోయినందున మార్కెట్ జోక్యం పథకం(ఎంఐఎ?స)కింద ఏపీని ప్రత్యేక కేసుగా పరిగణించి, ధర లోటు చెల్లింపు(పీడీపీ)ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు శుక్రవారం సీఎం లేఖ రాశారు. 2025-26 రబీ సీజన్‌లో రాష్ట్రంలో 4.83లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగవ్వగా, 37.61 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా. అయితే మార్కెట్‌లో ధర పడిపోయినందున రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఏపీని ప్రత్యేక కేసుగా తీసుకుని, 50:50 నిష్పత్తికి బదులు 100శాతం నష్టాన్ని కేంద్రం భరించేలా చూడాలని సీఎం కోరారు. ఏపీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో మొక్కజొన్నకు ఎంఐఎస్ కింద ధర లోటు చెల్లింపు అమలు చేయడానికి నాఫెడ్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిని ఈ ఏడాది జూన్ వరకు

మిగతా 2లో

## అమరావతిపై మీ స్టాండ్ ఏంటి?

**జగన్‌కు మంత్రి లోకేశ్ సూటి ప్రశ్న**

అమరావతి రాజధాని అంశంపై వైసీపీ అధినేత జగన్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. "ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని మా నినాదం. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అమరావతి పై మీ స్టాండ్ ఏంటి జే టర్న్ జగన్ గారూ?" అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన సవాల్ విసిరారు. రాజధానిపై తమ ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేస్తూనే, జగన్ ను లోకేశ్ సూటిగా ప్రశ్నించారు.

మిగతా 2లో





## రక్షణ కొనుగోళ్లకు2.38 లక్షల కోట్లు

- ఇవన్నీ పాత విమానాల స్థానే..
- రూ.50 వేల కోట్లతో 5 ఎస్-400 స్క్వాడ్రన్లు
- రూ.45 వేల కోట్లతో రిమోట్ నియంత్రిత ఫైటర్ జెట్లు, డ్రోన్లు
- సైన్యానికి 300 ధనుష్ శతఘ్నులు.. డీఏసీ ఆమోదం

2లో

## ఆటల బరిలోకి తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

నిత్యం రాజకీయాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆటల బరిలోకి దిగనున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్--2026' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి.



## పెట్రోలు, డీజిల్‌పై తక్షణం వ్యాట్ తగ్గించాలి

ఉందని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్య, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలే పరమావధిగా కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించిందని గుర్తు చేశారు. కేంద్రం పన్నులు తగ్గిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాట్ భారం సుమారు 35 శాతం ఉండటం వల్ల సామాన్యుడిపై పెనుభారం పడుతోందని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అప్పులు, ఆయిల్ బాండ్ల భారం ఉన్నా కేంద్రం వెనక్కి తగ్గలేదని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పన్నుల రూపంలో ప్రజల రక్తాన్ని పిండుతోందని మండిపడ్డారు. పెట్రోల్ ధరలో కేంద్రం వాటా కంటే రాష్ట్రం వాటాయే ఎక్కువగా ఉండటం దురదృష్టకరమని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

## అమరావతిపై మీ స్టాండ్ ఏంటి?
## జగన్‌కు మంత్రి లోకేశ్ సూటి ప్రశ్న

అమరావతి రాజధాని అంశంపై వైసీపీ అధినేత జగన్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. "ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని మా నినాదం. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అమరావతి పై మీ స్టాండ్ ఏంటి జే టర్న్ జగన్ గారూ?" అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన సవాల్ విసిరారు. రాజధానిపై తమ ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేస్తూనే, జగన్ ను లోకేశ్ సూటిగా ప్రశ్నించారు.

మరోవైపు, తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో లోకేశ్ ట్వీట్ చేశారు. "తెలుగువారి ఆత్మగౌరవం కోసం, అణగారిన వర్గాలకు అండగా మన తెలుగుదేశం పార్టీ పుట్టి 44 సంవత్సరాలైంది. తెలుగుదేశం కుటుంబ సభ్యులమైన మనకు ఇది గర్వకారణమైన సందర్భం. ఆవిర్భావ స్ఫూర్తి, ఐకమత్యం చాటే సమయం ఇది. ఇది ఒక చిత్రం కాదు... రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమ, సకల శుభాల గెలుపుకు సంకేతమైన పసుపు జెండా ప్రస్థానం. మీ సోషల్ మీడియా ఖాతాలలో డీపీని పెట్టి, మీ ఇంటిపై పార్టీ జెండా ఎగరేసి 'నేను తెలుగు వాడిని... నాది తెలుగుదేశం పార్టీ' అని గర్వంగా చాటండి" అంటూ లోకేశ్ పిలుపునిచ్చారు.

## 100శాతం నష్టాన్ని కేంద్రం భరించాలి

కొనసాగించాలన్నారు. 'గతంతో పోల్చితే ఈ ఏడాది మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగింది. అదనపు ఉత్పత్తి కారణంగా స్పాట్ మార్కెట్ ట్రేడింగ్ మందకొడిగా ఉంది. ప్రస్తుత ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉంది. దిగుబడి గరిష్ఠంగా ఉండే కాలంలో ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులు నష్టానికి అమ్ముకోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితి రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువల్ల ధరలను స్థిరీకరించడానికి, రైతుల ప్రయోజనాలను కాపాడటానికి సకాలంలో జోక్యం చేసుకోవాల్సిన తక్షణ అవసరం ఉంది' అని సీఎం లేఖలో పేర్కొన్నారు. కాగా మొక్కజొన్న ధర పడిపోయి, రైతులు నష్టపోతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి, కేంద్రానికి లేఖ రాసినట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు చెప్పారు.

## అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం
## క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్



ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## షేక్‌పేటలో గ్యాస్ సిలిండర్ల కోసం 'యుద్ధం'..

హైదరాబాద్ నగరంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్ర రూపం దాల్చింది. సరఫరాలో జాప్యం కారణంగా విసిగిపోయిన వినియోగదారులు ఏకంగా డెలివరీ ఆటోను అడ్డుకుని సిలిండర్ల కోసం ఎగబడ్డారు. షేక్‌పేట జంక్షన్ సమీపంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్యాస్ ఏజెన్సీ నుంచి లోడ్‌తో వస్తున్న డెలివరీ ఆటోను స్థానికులు చుట్టుముట్టారు. గ్యాస్ బుక్ చేసి వారం రోజులు దాటినా సిలిండర్లు రావడం లేదని, ఏజెన్సీ సిబ్బంది సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోలో ఉన్న సిలిండర్లను బలవంతంగా దించుకునేందుకు ప్రయత్నించడంతో అక్కడ కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే స్పందించిన గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, కొందరు స్థానికులు వినియోగదారులను వారించారు. నిబంధనల ప్రకారం డెలివరీ చేయాల్సి ఉంటుందని, ఇలా చేయడం సరికాదని సర్దిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. గత కొన్ని రోజులుగా నగరంలోని చాలా ప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సకాలంలో గ్యాస్ అందక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్యాస్ పంపిణీ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని నగరవాసులు కోరుతున్నారు.

# ఇరాన్‌తో యుద్ధంలో మేం పూర్తిగా గెలిచాం



ఇస్తున్నానని చెప్పా. హోర్ముజ్ జలసంధి నుంచి అమెరికా నౌకలను వెళ్లనివ్వడంతో దాడుల వాయిదాపై ఉదారంగా వ్యవహరించా.. చర్చల్లో భాగంగా తాము నిజాయతీగా ఉన్నామని చూపుకొనేందుకు ఎనిమిది పెద్ద చమురు నౌకలను పంపిస్తామని ఇరాన్ వాళ్లు చెప్పారు. ఆ ఎనిమిది నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటి వస్తున్నాయి. అయితే తర్వాత మరో రెండు నౌకలను కూడా పంపిస్తున్నట్టు చెప్పారు. మొత్తం 10 పెద్ద చమురు నౌకలు వస్తున్నాయి. అవి పాకిస్థాన్ జెండాలతో వస్తున్నట్టు తెలిసింది" అని ట్రంప్ చెప్పారు. ఇరాన్‌తో చర్చలు ఫలవంతంగానే కొనసాగుతున్నాయని, ఒకవేళ ఇరాన్ ఒప్పందానికి రాకపోతే తీవ్రస్థాయిలో దాడి చేస్తామని పేర్కొన్నారు. చర్చల సందర్భంగా ఇరాన్ తనకు ఒక పెద్ద బహుమతి ఇచ్చిందని, అది చమురుకు సంబంధించినదని రెండు రోజుల క్రితం ట్రంప్ పేర్కొన్నా. ఇలా చమురు ట్యాంకర్లను వెళ్లనివ్వడమే ఆ బహుమతి అయి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పాకిస్థాన్ జెండాలతో హోర్ముజ్ దాటిన అమెరికా చమురు నౌకలు ఇరాన్‌కు 'కప్పం' చెల్లించాకే ముందుకు కదిలాయనే వార్తలు వస్తున్నాయి. తగిన పత్రాలతోపాటు సుమారు రూ.19 కోట్లు (2 మిలియన్ డాలర్లు) చెల్లించాకే చమురు నౌకలను హోర్ముజ్ నుంచి అనుమతిస్తున్నామని ఇరాన్ అధికారులు స్పష్టం చేయడం గమనార్హం. "హోర్ముజ్ జలసంధిని దాటేందుకు ఒక్కో నౌక నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున వసూలు చేస్తున్నాం. హోర్ముజ్‌పై ఇరాన్ సార్వభౌమత్వం నెలకొందనడానికి ఇది సూచిక" అని ఇరాన్ ఎంపీ అలాద్దీన్ బొరోజోర్డి ఆ దేశ ప్రభుత్వ చానెల్(ఐఆర్ఐబీ)లో ఈ విషయాన్ని ప్రకటించారు. హోర్ముజ్‌లో నౌకల నుంచి చార్జీలు వసూలు చేయడం కోసం చట్టాన్ని తీసుకురావడానికి కూడా ఇరాన్ సిద్ధమైంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు అమెరికా రోజుకు రూ.19 వేల కోట్లు (2 బిలియన్ డాలర్లు) ఖర్చు చేస్తోందని అమెరికా సెనేటర్ క్రిస్ మర్ఫీ మండిపడ్డారు. యుద్ధం కోసం రోజువారీగా చేస్తున్న ఖర్చు అంతకంటే ఎక్కువగానే ఉంటోందని చెప్పారు. అమెరికా దాడులకు ముందు హోర్ముజ్ తెరిచే ఉందని, అమెరికా తాను సృష్టించిన సమస్యను పరిష్కరించడం కోసం తానే తంటాలు పడుతోందని వ్యాఖ్యానించారు. భూతల దాడులకు సన్నద్ధత కోసమే వ్యూహాత్మకంగా ట్రంప్ దాడుల వాయిదా ప్రకటన చేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. నిజానికి ఇరాన్ కీలక దీవి 'ఖర్గ్'ను స్వాధీనం చేసుకుని, విజయం సాధించామంటూ యుద్ధాన్ని నిలిపివేయాలని ట్రంప్ భావిస్తున్నారంటూ రెండు రోజుల క్రితమే వార్తలు వచ్చాయి.

# ఏఐతో ఉద్యోగం కోల్పోతే..
# కంపెనీలు పరిహారం చెల్లించాలి

తమ ప్రభుత్వం వినూత్న పరిష్కారం అమల్లోకి తేబోతుందని తెలిపారు. ఏఐ వల్ల ఉద్యోగం కోల్పోతే.. ఆ ఉద్యోగికి కంపెనీ పరిహారం చెల్లించేలా ఒక విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. కంపెనీలు విడుదల చేసే కాలుష్యానికి కార్బన్ క్రెడిట్స్ ఉన్నవిధంగానే.. ఏఐ కంపెనీలకు 'పీపుల్ క్రెడిట్స్' విధానాన్ని అమలు చేయాలని ఆలోచిస్తున్నట్లు వివరించారు. అమెరికాలోని బోస్టన్ సిటీలో ఉన్న హార్వర్డ్ విశ్వ విద్యాలయంలోని హార్వర్డ్ కెన్నడీ స్కూల్.. ఏఐపై శుక్రవారం రాత్రి నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడారు. మానవజాతి గొప్ప ఆవిష్కరణల్లో ఏఐ కీలకమైందని.. కానీ, ఇది రెండు వైపుల పదును ఉన్న కత్తి లాంటిదని అన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రతికూల ప్రభావాలు ఎక్కువగా చూపవచ్చని హెచ్చరించారు. ఏఐ సాంకేతికత భవిష్యత్తులో మరింత శక్తిమంతమవుతుందని తెలిపారు. ఏఐతో ప్రాథమిక స్థాయి ఉద్యోగాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఫార్మా, సాఫ్ట్‌వేర్, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మ్యానుఫాక్చరింగ్, ఏరోస్పేస్, రక్షణ, రిటైల్ రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నగరం ఒక నాలెడ్జ్ సెంటర్ అని సీఎం తెలిపారు. ఈ రంగాల్లో భారీగా ఉద్యోగులను తొలగిస్తే తాము సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీ అనే కొత్త నగరాన్ని నిర్మిస్తున్నామని, అందులో ఒక భాగాన్ని ఏఐ సిటీగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ అన్ని ఏఐ సంస్థలకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఏఐ అభివృద్ధిలో ప్రపంచానికి కేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ప్రకటించారు. ఏఐ మార్చలేని పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో ఉద్యోగాలను పెంచుతున్నట్లు వివరించారు. గ్రీన్ ఎనర్జీ ఆధారంగా తయారీ రంగాన్ని అభివృద్ధి చేసి చైనా1కు ప్రత్యామ్నయంగా ఎదగాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఉద్యోగాలు కోల్పోయే వారికి పున:శిక్షణ అందించేందుకు హార్వర్డ్ వంటి ప్రపంచ స్థాయి వర్సిటీలతో ఒప్పందాలు చేసుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణలో ఏఐ, గ్రీన్ ఎనర్జీ, ఇన్‌ఫ్రా రంగాలు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు.



## రక్షణ కొనుగోళ్లకు2.38 లక్షల కోట్లు



న్యూఢిల్లీ, త్రివిధ దళాలను బలోపేతం చేయటానికి రూ.2.38 లక్షల కోట్ల విలువైన ఆయుధాలను, రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సారథ్యంలోని 'రక్షణ కొనుగోళ్ల మండలి' (డీఏసీ) శుక్రవారం ఆమోదం తెలిపింది. దీనిపై రక్షణశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్తగా కొనుగోలు చేసే వాటిలో.. వాయుసేన కోసం 60 మధ్యస్థాయి రవాణా విమానాలు ఉన్నాయి. ప్రస్తుతం వాయుసేన ఉపయోగిస్తున్న పాతబడిపోయిన ఏఎన్-32, ఐఎల్ 76 విమానాల స్థానంలో వీటిని వినియోగిస్తారు. కొత్త విమానాలు 18 నుంచి 30 టన్నుల పేలోడ్‌ను మోసుకెళ్లే సామర్థ్యంతో ఉంటాయి. కొనుగోలు చేసే మొత్తం 60 విమానాల్లో 12 వినియోగానికి సిద్ధంగా ఉన్నవి కాగా.. మిగిలిన వాటిని భారత్‌లో తయారు చేస్తారు. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రార్ సీ-390, యూరోపనకు చెందిన ఏ400ఎం, అమెరికా కంపెనీ లాకీడ్ మార్టిన్ రూపొందించే సీ-130జే విమానాలు రక్షణశాఖ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. 60 విమానాల కొనుగోలుకు రూ.లక్ష కోట్ల వ్యయం కానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కొనుగోళ్ల కోసం డీఏసీ ఆమోదం తెలిపిన వాటిలో.. ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే 5 దీర్ఘశ్రేణి ఎస్-400 క్షిపణి వ్యవస్థల స్క్వాడ్రన్లు, ధనుష్ శతఘ్నులు, గగనతల రక్షణ నిఘా వ్యవస్థలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం వాయుసేన వద్ద మూడు స్క్వాడ్రన్ల ఎస్-400లున్నాయి. మరో రెండు ఈ ఏడాదిలోనే రానున్నాయి. ప్రస్తుతం ఆమోదం తెలిపిన ఐదు స్క్వాడ్రన్లు వీటికి అదనం. రూ.50 వేల కోట్లతో వీటిని కొనుగోలు చేయనున్నారు. దీంతో వాయుసేన వద్ద మొత్తం 10 స్క్వాడ్రన్ల ఎస్-400 వ్యవస్థలుంటాయి. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత సైన్యానికి ఎస్-400లు బలమైన దన్నుగా నిలబడిన విషయం తెలిసిందే. మరోవైపు, వాయుసేన కోసం నాలుగు స్క్వాడ్రన్ల రిమోట్ నియంత్రిత ఫైటర్ విమానాలను (స్ట్రైక్ ఎయిర్‌క్ష?ఫ్టలు) దేశీయంగా కొనుగోలు చేస్తారు. వీటికి అయ్యే వ్యయం దాదాపు రూ.45 వేల కోట్లు. ప్రతీ స్క్వాడ్రన్‌లో 8 నుంచి 10 ఆయుధ సహిత డ్రోన్ వ్యవస్థలు ఉంటాయి. వీటిని శత్రువుల లక్ష్యాలను ఛేదించే మిషన్‌లలో ఉపయోగిస్తారు. దేశీయంగా తయారుచేసే 300 ధనుష్ శతఘ్నులను రూ.2,500 కోట్లతో సైన్యం కోసం కొనుగోలు చేయనున్నారు. ప్రస్తుతం సైన్యం వద్ద 114 ధనుష్ శతఘ్నులు ఉన్నాయి. ఎస్‌యూ-30 ఎంకేఐ యుద్ధ విమానాల సామర్థ్యాన్ని పెంచే ఏఐ-31 జెట్ ఇంజిన్లు, నౌకాదళం, తీరప్రాంత గస్తీదళం కోసం అవసరమైన హోవర్‌క్ష?ఫ్టలను కొనుగోలుకూ ఆమోదం లభించింది. వీటికి అదనంగా, సైన్యం కోసం రష్యా కంపెనీ రొసోబోరోన్‌ఎక్స్‌పోర్ట్ నుంచి రూ.445 కోట్ల విలువైన తుంగుస్క గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేయటానికి రక్షణశాఖ ఆ సంస్థతో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. నౌకాదళానికి చెందిన పీ 81 తీరప్రాంత గస్తీ విమానాల నిర్వహణకు బోయింగ్ ఇండియాతో రూ.413 కోట్ల విలువైన ఒప్పందం కూడా కుదిరింది. ఈ కొనుగోళ్ల ద్వారా భారత రక్షణ సన్నద్ధత మరింత పెరుగుతుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## ఆటల బరిలోకి తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభలో అధికారికంగా ప్రకటించారు. ఈ క్రీడల నిర్వహణ కోసం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఛైర్మన్‌గా, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కో-ఛైర్మన్‌గా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడంతో పాటు రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడలతో పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఘనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు మరో 13 మంది సభ్యులను నియమించారు. గురువారం నాడు కమిటీ సభ్యులు సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3:30 గంటలకు ఎల్బీ స్టేడియంలో క్రీడలు ప్రారంభమవుతాయని కమిటీ స్పష్టం చేసింది. అంతకుముందు మంత్రులు, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి.. స్పీకర్‌ను కలిసి స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.

## తెలంగాణ ఆర్‌ఆర్‌ఆర్: దక్షిణ భాగానికి కేంద్రం ఓకే.. మంత్రి గడ్కరీ లేఖ

తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీ ప్రక్రియను ప్రారంభించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నిన్న లేఖ రాశారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని, డీపీఆర్ రూపకల్పన కోసం ఇప్పటికే ఒక ప్రత్యేక కన్సల్టెన్సీని కూడా నియమించినట్లు గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా ఇది తెలంగాణ ప్రజలకు శుభవార్త అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చే 'గేమ్ ఛేంజర్' అవుతుందని అన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర మంత్రి గడ్కరీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ, మార్చి 27:-( ప్రభాత సూర్య): శ్రీరామనవమి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ శ్రీకోదండ రామాలయం లో సీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్వామి వారి రథయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..రామాలయంలో నిర్వహించిన సీతా రాముల వారి కల్యాణ మహోత్సవంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్వామి వారి రథయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

### టీఎస్టీఆర్ఎస్ బాలురు.. ప్రిన్సిపాల్ ముజీబుద్దిన్

మిర్యాలగూడ , మార్చి 27:-( ప్రభాత సూర్య): మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)లో మార్చి 29 ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12. 30 వరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని. స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ముజీబుద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.




## వంట గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకులను పరిశీలించిన: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ,డి ఎస్ పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, మార్చి 27:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ నియోజకవర్గంలో వంట గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాల తీరును డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, రెవిన్యూ అధికారులతో కలసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్వయంగా పర్యవేక్షించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఆయన పట్టణంలోని పలు వంట గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ రికార్డులను పరిశీలించారు. పెట్రోల్ బంకు సిబ్బంది, డెలివరీ బాయ్స్, ఏజెన్సీ యజమానులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను, గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించారు.స్టాక్ పాయింట్ల వద్ద నిరంతరం నిల్వలు ఉండేలా చూసుకోవాలని, కృత్రిమ కొరత సృష్టించవద్దని సూచించారు.సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ నిత్యావసరాల కొరత సృష్టించాలని చూస్తే సహించేది లేదని నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి, మార్చి 27 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, దేవాలయ పురోహితుడు మనీష్ పాండే ల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి, కళ్యాణ తంతును కన్నుల పండుగగా, కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. తుర్కపల్లి ప్రాంతమంతా హరే రామ నామ జపంతో మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ ,కందుకూరి చలమయ్య, పడాల చంద్రం, కళాసికం అమరేందర్ ఆకుల దేవయ్య, రంగ శంకరయ్య, పడాల శ్రీకాంత్, పెండెం రవి, పడాల లక్ష్మీకాంత్, పెండెం శ్రీనివాస్, పెండెం ప్రవీణ్ ,కందుకూరి బాలరాజు, సోముల మల్లేశం, కోలా గురునాథ్, బోయిని నాగరాజు, కళాశికం జగదీష్ , ఆగ చారి,కందుకూరి లక్ష్మణ్, ఇమ్మడి సంతోష్, పాముల జంగయ్య, కందుకూరి అమర్నాథ్, కట్కూరి వెంకటేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ , ఆకుల సైదులు,ఆకుల వెంకటేష్, బోయిని అరవింద్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ,ఆర్టిఐ కమిషనర్

**తుర్కపల్లి, మార్చి 27 ప్రభాతసూర్య::** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్, ఎలగల రాజయ్య ,ఆకుల దేవయ్య, ఆగ చారి, కట్కూరి వెంకటేష్, కందుకూరి బాల్రాజ్, బొల్లారం జగదీష్, కందుకూరి లక్ష్మణ్ ,ఆకుల వెంకటేష్, పాముల రాజు గౌడ్,,గుండెబోయిన బలరాం ,అరిగే మైపాల్,ఆకుల సైదులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ఘనంగా చైతన్య నగర్ మహాదేవుని ఆలయంలో రాముల వారి కళ్యాణం..

**పటాన్చెరు, మార్చి 27,ప్రభాత సూర్య:** పటాన్చెరు చైతన్య నగర్ కాలనీలోని మహాదేవుని ఆలయంలో రాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి భావాలతో నిండిపోయింది.ఈ వేడుకకు గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రం రెడ్డి హాజరై స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ఆలయం మొత్తం జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది.కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అధ్యక్షుడు గంగిశెట్టి రామకోటి, సంయుక్త కార్యదర్శి కొమ్మరగూడెం వెంకటేష్ భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా మాదాపూర్ డివిజన్ లో నీ గుట్టల బేగంపేట్ లో గల్లీ కా గణేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజ నిర్వహించి అనంతరం పానకం భక్తులకి పంచారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు తీస్తూ ప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గల్లీ కా గణేశ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్.....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిగిన ఈ మహోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాహుల్ ,శ్రీ లక్ష్మణ్ , నరేంద్ర రెడ్డి, నీలేష్ వినోద్ యాదవ్, అఖిల్, లడ్డూ, బంటి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి మార్చ్ 27 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా వీరారెడ్డిపల్లి గ్రామంలో భక్తి, శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకొని పుణ్యఫలాన్ని పొందారు.కళ్యాణం అనంతరం గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీ రాంరెడ్డి మరియు ఉప సర్పంచ్ తాటికొండ నర్సింహులు యాదవ్ మరియు వార్డు సభ్యులు అందరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇదే విధంగా భక్తి శ్రద్ధలతో, ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక





## హనుమాన్ దేవాలయం లో ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం....



మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ హనుమన్ దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం ను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి దేవుని ఆశీస్సులు పొందారు. కన్నుల పండుగల జరిగిన స్వామి వారి కల్యాణ కార్యక్రమంలో పలువురు జంటల దంపతులు పాల్గొని కమనీయంగా భక్తి శ్రద్ధల తో నిర్వహించారు. తదంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఉపసర్పంచ్



**తుర్కపల్లి, మార్చి 27ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ తాటికొండ నర్సింహులు యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మహేష్, డాక్టర్ షంషోదిక్ రైతులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**ప్రభాతసూర్య:మాడుగుల పల్లి (మార్చి 27) ప్రతినిధి:** మాడుగుల పల్లి మండల చిరుమర్తి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం యాగశాల లో శ్రీరామనవమి పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామ పురోహితుడు పెన్నా సత్యనారాయణ దేవాలయ పురోహితుడు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల స్వామివారికి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి, కళ్యాణ తంతును కన్నుల పండుగగా, కమనీయంగా అంగరంగ వైభోగంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. చిరుమర్తి మహిళా భక్తురల చెత భజన కార్యక్రమలు నిర్వహించరు. గ్రామమంతా హరే రామ నామ జపంతో మారుమోగింది. భక్తులు కల్యాణ మహోత్సవనికి తిలకిచడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.రామయ్య వారి తరపున యం వెంకట్ రెడ్డి దంపతులు సీతంమ్మ వారి తరుపున మోదుగ జపాల్ రెడ్డి దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం పులిహోర తీర్థ ప్రసాదాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పులిహోర దాత : యం వెంకట్ రెడ్డి దంపతులు వడపప్పు పానకం దాత : మోదుగు జాపాల్ రెడ్డి దంపతులు మిగతా ఖర్చులు గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లోజు ప్రసాద్ కార్యక్రమంలో రామ్మూర్తి తళ్లపల్లి సత్యనారాయణ వల్లోజు ప్రసాద్ వద్ది రామకృష్ణ నక్కల దుర్గయ్య పతాని నాగరాజు పతాని సిహెచ్ వెంకన్న సైదులు కుమారి వెంకటేష్ మొదుగు సతీష్ రెడ్డి గజ్జి సుధాకర్ ఆకిటి శేఖరు కొండ రమణయ్య గంటేపంగా ప్రవీణ్ ఓంకార్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# పటాన్చెరులో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..

### పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు

### భారీ సంఖ్యలో భక్తులు హాజరు

### నియోజకవర్గంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, మార్చి 27,ప్రభాత సూర్య :మండలం లోని శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తుల హర్షధ్వానాల మధ్య, మంగళ వాయిద్యాల నాదంతో, పండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. శుక్రవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మేళతాళాల మధ్య తమ స్వగృహం నుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఆలయం అందంగా పుష్పాలతో అలంకరించబడగా, ఆధ్యాత్మిక వాతావరణం మరింత పులకరించింది. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనలకు అనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పటాన్చెరు పట్టణం మొత్తాన్ని విద్యుత్ దీపాలతో, సీతారాముల చిత్రాలతో, పుష్పాల అలంకరణలతో ఆధ్యాత్మిక వైభవాన్ని సృష్టించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ, పంచముఖి హనుమాన్, శ్రీ రామ్ నగర్, శాంతినగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలలో ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ వివిధకాలనీలలో సీతారామ కళ్యాణ మహోత్సవాలు..

### పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్....

**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ పరిధిలోని సాయి రామ్ నగర్, ప్రశాంత్ నగర్, అరబిందో కాలనీలలో నిర్వహించిన పవిత్రమైన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలలో,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, టి పి సి సి జనరల్ సెక్రటరీ వి జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు , ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ లు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలు సాయి రామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎండీ షా మరియు సభ్యులు ప్రశాంత్ నగర్ అసోసియేషన్ సభ్యులు, అరబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభ సందర్భంలో ప్రతి ప్రాంతంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి భావంతో నిర్వహించబడగా, అతిథులను శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, దోర్నాల రవి కుమార్, గోకినేపల్లి రమేష్, నాని, అశోక్, రాజేష్, సతీష్, గురువులు, వినయ్, జగన్, మనోజ్, నవీన్ యాదవ్ తదితరులు భారీగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన సాయి రామ్ నగర్, ప్రశాంత్ నగర్ , అరబిందో కాలనీ వెల్ఫేర్



అసోసియేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాముడి దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని, సమాజ సేవలో నిరంతరం ముందుండే శక్తి ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఇస్నాపూర్ శివాలయానికి కుర్చీలు మరియు కార్పెట్ లను పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్





### ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి.

**పటాన్ చెరు, మార్చి 27,ప్రభాత సూర్య :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని శివాలయంలో భక్తులకు అనుకూలంగా ఉండే విధంగా కుర్చీలను మరియు కార్పెట్ లను పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయానికి డొనేట్ చేసిన ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి స్వామివారి అనుగ్రహంతో రాబోవు రోజుల్లో ఆలయానికి మరింత సేవ చేసుకునే భాగ్యం కలిగిస్తే తప్పకుండా తాను ముందుండి తనకు తోచిన విధంగా సహాయపడుతానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సురపురాజు శ్రీనివాస్ రావు,ఆలయ అర్చకులు రోహిత్ ,బీఆర్ఎస్ నాయకులు సాయి కుమార్, దీపక్ గౌడ్, సుల్తాన్ పురం దయాకర్, సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి





**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చ్27:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ రామాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముక్య అతిథిగా హాజరై రాములోరి కి అక్షింతలు వేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నాస్తిపూర్ రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. శ్రీ సీతారాముల అనుగ్రహంతో గ్రామప్రజలు, అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు.ఆమె వెంట బి ఆర్ ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాం చంద్రా రెడ్డి,నాయకులు నరసింహ రెడ్డి,మధు,సర్పంచి ప్రమీల సాయిలు,ఉప సర్పంచి మహేందర్,గ్రామ పెద్దలు మాణిక్యారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నరసింహ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అవుల రాజీరెడ్డి జన్మదిన వేడుకలు

**ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ నవీన్ గుప్త.**

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 27:** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు నర్సాపూర్ పట్టణంలోని తారా లక్ష్మీ దంగోరియా హోమ్ ఫర్ ఏజ్డ్ నీడ్ వృద్ధాశ్రమం లో శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. రాజిరెడ్డి సహకారంతో నర్సాపూర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అదేవిధంగా రాజన్న సహకారంతో నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందుతుందని ఆయన ఆశా బావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజాపలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసింద న్నారు. ఈకార్యక్రమంలోహత్నూర సర్పంచుల ఫోరం అధ్యక్షులు మణిదీప్,మెదక్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తరుణ్, నర్సాపూర్ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తలారి ప్రసాద్, హరీష్ కుమార్, మరియుకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సీతారాంపూర్ లో కన్నుల పండుగ శ్రీ సీతారామచంద్ర స్వామీ కళ్యాణం.:పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి





**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్.**

**జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి.**

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చ్ 27 :** నర్సాపూర్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో గల శ్రీ రామగిరి క్షేత్రంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు గౌడ్ చర్ల హరికృష్ణ శర్మ,హరి ప్రసాద్ శర్మ, హరి చరణ్ శర్మ ల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల సేవా ట్రస్ట్ సహకారంతో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి లు వేర్వేరుగా పాల్గొని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అక్షింతలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం సీతారాంపూర్ గ్రామంలో ని ఈ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రజలందరూ ఈ సీతారామ కళ్యాణం లో పాల్గొని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నే పోచయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సురభి వినోద, గ్రామపంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు....

మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో శ్రీ రామ నవమి పండుగ పురస్కరించుకొని ఆంఫి థియేటర్ లో నిర్మల నృత్యనికేతన్ గువులు శ్రీమతి నిర్మల విశ్వేశ్వర్ రావు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో తాండవ నృత్యకారి, అదిగో అల్లదిగో, పలుకే బాణాగ్రమయిన, మూషిక వాహన, సిఖత నవ్వులవాడు, ఇదిగో భద్రాద్రి, గంధముపూయరుగా, వేడుకుందామా, గీతం, పుష్పాంజలి, బ్రోచేవారెవరురా, పంచాక్షరీ, మొదలైన అంశాలను దిశిత, ధ్రువిక, నందిని, నిత్య, యోజిత, అన్విత, తరిని, ఆరాధ్య, శరణ్య, పూర్విత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## చేపల కావలి వెళ్లి మత్స్యకారుడు మృతి





**ప్రభాత సూర్య నర్సాపూర్ మర్చి 27:** చేపల కావలి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన హత్నూరలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, హత్నూర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రామే సత్యనారాయణ (46) బుధవారం సాయంత్రం భోజనం చేసిన అనంతరం చాకిచెరువు వద్ద చేపల కావలికి వెళుతున్నానని కుటుంబీకులకు తెలిపి ఇంట్లో నుండి వెళ్ళాడు. గురువారం తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు తెలిసినవారు బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. శుక్రవారం తెల్లవారుజామున చాకిచెరువులో సత్యనారాయణ శవమై తేలి ఉండడంతో కుటుంబీకులు వెళ్లి మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి భార్య సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ భగత్ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవాలు..

**ఆలేరు మార్చి 27 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపల్ పరిధిలో స్థానిక పోచమ్మ వాడలో పోచమ్మ తల్లి దేవాలయం సమీపంలో శ్రీ భగత్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి కళ్యాణోత్సవం పండితులు ఆలేటి రంగన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న దంపతులు కుడికాల భానుచందర్ - స్వప్న, సబ్బన్ నవీన్ - భాగ్యలక్ష్మి, అంకం మల్లికార్జున్ - సుధా, వర్ధమాన్ సాయికుమార్ - లక్ష్మీ ప్రసన్న అలాగే యజ్ఞ పూజలో పాల్గొన్న బోట్ల విఘ్నేశ్వరర్ , సబ్బన సుభాష్ , పాశికంటి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదం స్వీకరించారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రసాదాన్ని సేవించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాజీ జడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, 8వ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్, బండ శ్రీనివాస్, దయ్యాల సిద్ధులు, గాడిపెల్లి కృష్ణమూర్తి, నరసింహులు, శీల వెంకటేష్, ప్రముఖ కవి డాక్టర్ తిరునగరి శ్రీనివాస్, చిట్టిమిల్ల సిద్ధులు, పిడిశెట్టి తిరుపతి, నమిలే శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, ఆడిపు రాములు, పేరపు శ్రీధర్, చిన్నం సిద్ధులు, బొట్ల రోహిత్, కుడికాల భాను ప్రసాద్, బండ అశ్వత్, సబ్బన్ ప్రవీణ్, సునీల్, శీల కార్తీక్, సబ్బన్ సుగంధి, పాశీకంటి రోహన్ కుమార్, కుడికాల రాకేష్, సబ్బన్ గణవర్ధన్, ఆడేపు భరత్, బండ మనోజ్, నితిన్, శీల అఖిల్, పాశీకంటి దీక్షిత, ఆడెపు సంధ్య, శ్వేత, కుడికాల నందిని, ఆడెపు శ్వేత నందిని, సబ్బన్ చిన్మయి తన్వి, దయ్యాల చైత్ర, శీల లవ, కుశల్ తదితరులు పాల్గొన్నారు..





## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న- జగిని వెంకన్న

**నల్గొండ ప్రభాత సూర్య:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో జగిని వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిగిన ఈ మహోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొనడం సంతోషకరమని, అనంతరం షాప్ యజమానుల ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు, గుమస్తాలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి



గట్టుప్పల్ ప్రభాత సూర్యమార్చి. 27గట్టుపల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో గుడి చైర్మన్ మద్ది పాండురంగారెడ్డి జనరల్ సెక్రెటరీ టేకుమట్ల శ్రీరాములు. ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణ సందర్భంగా వెల్మకన్నె గ్రామంలో భక్తి, శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకొని పుణ్యఫలాన్ని పొందారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్ మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి. వనం రమేష్ కంపే దుర్గయ్య రావుల ఎల్లప్ప. తలకోల గోపాల్ రెడ్డి. చలమల యాదగిరి రెడ్డి చలమల వెంకటరెడ్డి మద్ది విజయకుమార్ రెడ్డి దెందే బీరప్ప రొయ్య విజయ నరసింహ. తందారుపెల్లి లింగస్వామి. రావుల ఐలయ్య రావుల పర్వతాలు. దేవాలయ కమిటీ. గ్రామ ప్రజలుతదిపర్లు పాల్గొన్నారు.

## తూర్పు గూడెం రాజరాజేశ్వరి ఆలయంలో సీతారాముల కళ్యాణం ...





**ఆలేరు మార్చి 27 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామ సమీపంలో రాజరాజేశ్వరి ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ ఉత్సవాలు పాల్గొన్న ఆలయ అర్చకులు సుధాగాని సూర్యం శ్రీవాణి,ఐ వీ ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్,భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు, సీతారాముల కళ్యాణం కనుల పండుగ నిర్వహించిన కార్యక్రమానికి సహకరించినప్పుడు ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్ మంజుల, చంద్రమౌళి, సుమలత,శ్యామల,గోపికృష్ణ లావణ్య కుటుంబ సభ్యులు,భువనగిరి భక్త బృందం,పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో

మజ్జిగ పంపిణీ చేసిన సంస్థాన్ స్నేహ యూత్ 95 - 96 ఎస్ ఎస్ సి బ్యాచ్

**సంస్థాన్ నారాయణపురం,మార్చి 27(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా..... సంస్థాన్ స్నేహ యూత్ 95 - 96 ౦౦౩ బ్యాచ్ ఆద్వర్యంలో "మజ్జిగ పంపిణీ"కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో సంస్థాన్ స్నేహ యూత్ సభ్యులు గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగుస్వామి, అధ్యక్షులు ఎండి అజహర్, పాక సత్యనారాయణ, పోలోజు మధుసూదన్ చారి, మందుగుల శ్రీనివాస్, మేకని మల్లేష్, రేవనపల్లి యాదగిరి, చిలువేరు జంగయ్య, ఇడుకుళ్ళ మధు, అలిసేరు జంగయ్య, బండ్ల మల్లేష్, ఏలే అశోక్, గోశిక కుమార రస్వామి, రాసాల యాదయ్య, ఏపూరి సతీష్, ఉప్పల కృష్ణ, రాపర్తి కరుణాకర్, కడారి మల్లేష్, రేవనపల్లి బుగ్గరాములు, కట్ట మల్లేష్, ధరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. "మజ్జిగ పంపిణీ" కార్యక్రమానికి సహకరించిన మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు

## రామాలయంలో కమనీయం రాములోరి కళ్యాణం





మునుగోడు ప్రభాత సూర్య :మునుగోడు మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..ఉదయం తోరణ అలంకరణ గణపతి పూజతో పూజ కార్యక్రమం ఆలయ అర్చకుజలు బొల్లోజు శ్రీకాంత్ ప్రారంభించారు.. సీతారామచంద్రస్వామి మూలమంత్ర హోమం ద్వజారోహణ గరుడ ముద్ద కార్యక్రమం నిర్వహించారు.. అభిజిత్ లగ్న పుష్కరాంశ ముహూర్తమున శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం బ్యాండ్ మేళాల వేద మంత్రాల మద్యలో వైభవంగా నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రాంగణం జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగింది...భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వేడుకలకు సహకరించిన దాతలను శాలువాలతో సన్మానించారు...భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం : ఉపేందర్ రెడ్డి....





**ఆలేరు మార్చి 27 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కాశి విశ్వేశ్వర ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ ఉత్సవంలో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి దంపతులు, అలాగే గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడు భారతీయ సంస్కృతిలో ధర్మానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. రాముని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన పాలన రామరాజ్యం ప్రజలకు న్యాయం సమానత్వం, శాంతి సుసంపన్నత కు ప్రతికగా నిలిచిందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ఆలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నామని చెప్పారు.కొల్లూరు గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలతో ఉండాలని తెలిపారు. శ్రీరాముని కటాక్షాలు నియోజకవర్గపై ఉండి ప్రజలకు మేలు చేసే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సమాజంలో కూడా రాముని ఆలోచనలు విలువలు అనుసరించడం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొనాలని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాద్యపాక దీప, శివరాత్రి లక్ష్మయ్య, మల్లేష్, బండి పరమేష్, మల్లేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మార్కండేయ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం!





**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** ఆధ్యాత్మికతకు నిలయంగా మారిన కాటేదాన్ డివిజన్, మార్కండేయ నగర్ కాలనీలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుక భక్తుల పాలిట ఒక కనువిందుగా నిలిచింది. లోక కల్యాణం కోసం జరిగిన ఈ దివ్య క్రతువులో కాలనీ వాసులందరూ ఏకమై భక్తిపారవశ్యంలో మునిగితేలారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య సీతారాముల కల్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాములవారి (వరుడి) తరపున పగిడిమర్రి సూర్యనారాయణ – ఉమాదేవి దంపతులు కల్యాణ కర్తలుగా వ్యవహరించగా, సీతాదేవి (వరుని )తరపున మేడిపల్లి నవీన్ కుమార్ – వరలక్ష్మి వారు కూడా సంప్రదాయం తప్పకుండా అన్ని పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. కల్యాణం అనంతరం భక్తులందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమం కాలనీలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపడమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను చాటిచెప్పింది. సాయంత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నుండి సీతారాముల పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. మార్కండేయ నగర్ లోని పురవీధులలో తిరుగుతూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నినాదానాలతో భజనలు చేస్తూ పల్లకి సేవ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, ఏర్వ సత్యనారాయణ, గద్దె యాదగిరిలు ఈ వేడుకను దగ్గరుండి పర్యవేక్షించారు. శిరం దాస్ నరేందర్, వర్కల చందు, కైరం కొండ శంకర్, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, ముషం నరేష్ తదితరులు తమ వంతు సహకారాన్ని అందించారు. నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, పిస్కె భాస్కర్, యాదగిరి భాస్కర్, మధు గౌడ్, మహేష్ గౌడ్, బనానోల శివ, కుకుడాల యూగేందర్, శివ, పిస్కే అంబదాస్, గుత్తి పాండు, శ్రీరాందాస్ ప్రభాకర్, ఇస్తాగారి అనీల్ కుమార్, బాస కృష్ణ, మహిళా మణులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.....

## సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవశీ లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,పాలకవర్గశీ





**సంస్థాన్ నారాయణపురం, మార్చి 27(ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రం స్థానిక చౌరస్తాలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం కనుల పండగగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిదంపతులు, గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు నెంబర్లు బలుగూరి శివ సాగర్, పందుల యాదగిరి గౌడ్, సింగం బిక్షపతి, సురపల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కర్ చారి, సభావత్ రఘు నాయక్, నీళ్ళ అనిత శంకర్ ముదిరాజ్, చింతల శైలజ సత్యనారాయణ ముదిరాజ్, సింగపంగ ప్రశాంతి రమేష్ దేవాలయం అధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, కమిటీ సభ్యులు, వివిధ పార్టీ ల నాయకులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



### శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు..

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 27(ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు అనంతరం శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్ , కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



### ఒకటో వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ సౌజన్యంతో పాత బకాయి ఇంటి పన్ను వసూలు.....

**ఆలేరు మార్చి 27 ప్రభాత సూర్య:**ఆలేరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిదారుడు పాకాల ఉప్పలయ్య నుండి ఇంటి పన్ను 32,015/- రూపాయలు వారికి అవగాహన కలిగించిన ఒకటో వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బకాయి ఇంటి పన్ను ఉన్నదని తెలియజేసిన వెంటనే ఈరోజు శ్రీరామనవమి పండుగ ఉన్నా కూడా ఇంటి టాక్స్ కట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ మున్సిపల్ సిబ్బంది మొరిగాడి రమేష్, బండారు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా బీసీ కాలనీలో రేషన్ సబ్ సెంటర్ ప్రారంభం...






**ఆలేరు మార్చి 27 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో బీసీ కాలనీ ప్రజలు ప్రభుత్వ రేషన్ షాప్ దూరంగా ఉండటంతో పడుకున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది.. కాలనీలో ప్రభుత్వ రేషన్ సబ్ సెంటర్ ను శుక్రవారం రోజున ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య .మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా వెంటనే స్పందించి రేషన్ షాపును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..అలాగే బీసీ కాలనీ ప్రజలకు ప్రభుత్వ వృద్ధాప్య, వితంతు పింఛన్లను కూడా కాలనీలోనే ఇచ్చే విధంగా చేయాలని కోరారు. ఇచ్చిన హామీ ప్రకారం బిసి కాలనీకి సంబంధించి వాటర్ ఫిల్టర్ అతి త్వరలో ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే కు, మున్సిపల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కందుల దీపకళ, కందుల శ్రీకాంత్, ఎమ్మెస్ విజయకుమార్ జెట్ట సిద్దులు , మల్లెల శ్రీకాంత్, ఎండి సలీం , ముదికొండ శ్రీకాంత్, దూదల రాజశేఖర్ గౌడ్, తాళ్ల పెల్లి మహేష్కాంగ్రెస్ నాయకులు బీసీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నెట్వర్క్ బాగుంటే అన్ని మంచిగా ఉంటాయి

## ప్రమాదపు మూల మలుపులు లేని రోడ్డు నెట్వర్క్ అభివృద్ధి చేస్తాం

## మంజూరైనా రోడ్ల పనులను పరిశీలించి ప్రమాదపు మూలమలుపులను గుర్తించాలని సిబ్బందికి ఆదేశం

## నియోజకవర్గ అభివృద్దే ముఖ్యం

### మునుగోడు లో గ్రామస్తులతో చిట్ చాట్ లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు, మార్చి 27(ప్రభాత సూర్య): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాదపు మూలమలుపులు లేని నాణ్యమైన రోడ్ నెట్వర్క్ ను నిర్మించడానికే ముందుకు వెళ్తున్నామని దాంట్లో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల పనులలో ప్రమాదపు మూలమలుపులను, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా స్ట్రైట్ గా రోడ్లు వేసేలా చేస్తామని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొనడానికి మునుగోడు వచ్చిన ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామస్తులు కొంతమంది ముఖ్య నాయకులతో చిట్ చాట్ చేశారు.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలో 5. 5 మీటర్ల వెడల్పుతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు... పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 67 రోడ్లు, రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో 22 రోడ్ల పనులు జరుగుతున్నాయని గ్రామాలకు వెళ్తున్న సందర్భంలో ప్రమాదపు మూలమలుపులు బ్లైండ్ స్పాట్స్ చాలా ఉన్నాయని వాటిని తొలగించి రోడ్డును స్ట్రైట్ గా అభివృద్ధి చేస్తామన్నారు... ఇప్పటివరకు పనులు జరుగుతున్న రోడ్లలో ప్రమాదపు మూల మలుపులు గుర్తించాలని సిబ్బందికి ఆదేశించారు.. ప్రమాదపు మూలమలుపుల ను తొలగించడంతోపాటు వేగాన్ని తగ్గించే స్పీడ్ బ్రేకర్స్, గ్రామ శివారులో గ్రామాల పేరుతో సైన్ బోర్డులు, బ్లింకింగ్ లైట్స్ ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని అవసరమైతే తానే స్వయంగా పరిశీలించి ప్రమాదపు మూలమలుపులు లేని నాణ్యమైన రోడ్లను అభివృద్ధి చేస్తామని అన్నారు...

# మిర్యాలగూడలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు





మిర్యాలగూడ మార్చి 27:- (ప్రభాత సూర్య): మిర్యాలగూడ డివిజన్ లో శ్రీరామనవమి సందర్భంగా వాడ వాడలలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణలోని కోదండ రామాలయంలో, హనుమాన్ పేట సీతారామాంజనేయా లయంలో, సీతారాంపురంలోని రామాలయంలో ఘనంగా సీతారాములోరి కల్యాణ మహోత్సవం, మిర్యాలగూడ మండలం జస్త్రచిల్లాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామకళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజలలో నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీఅధ్యక్షులు చింతరెడ్డిశ్రీనివాసరెడ్డితో ఆలయ చైర్మన్ సాతనూరి వెంకటేశ్వర్లు వాటర్ ట్యాంక్ తండా సర్పంచ్ ధనావత్ వెంకటేశ్వర్లు, ఆలయ గౌరవాధ్యక్షులు సాతునూరి అంజయ్య, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి జానపాటి శ్రీను, రేణుబాబు, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. మండలంలోని అవంతిపురం కొండపై శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణం వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ సీతారాములవారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ధర్మకర్త డాక్టర్ పద్మావతి, భక్తులు సత్యనారాయణ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తీర్థప్రసాదాలు సేకరించారు. జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి నీతి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పందిరి వేణు, సకినాల వేలాద్రి, బోయిన రాములు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిఎం.నాయుడు, పందిరి సత్యనారాయణ, కనపర్తి సత్యప్రసాద్ గంధం కృష్ణ పాల్గొన్నారు. ఈదులగూడ కల్యాణ మండపంలో వైస్ చైర్మన్ గుడిపాటి నవీన్ శిరీషను కౌన్సిలర్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. అదేవిదంగా మెయిన్ బజారు శ్రీరామమందిరం వద్ద సీతరాములు కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు తల్లం అశోక్ లు పాల్గొన్నారు. ఇందిరమ్మ కాలనీలో లో కౌన్సిలర్ ఆడోతు అశోక్, కాంగ్రెస్ నాయకులు నాగునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా మండపాల్లో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు, అన్నదానం నిర్వహించారు.



## పాపిరెడ్డి నగర్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### సీతారాముల కల్యాణాన్ని తిలకించిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, మార్చి 27 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామనవ వేడుకలకు శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరెకేపూడి గాంధీ, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆలయ సభ్యులతో కలిసి పాల్గొని ఆలయంలో ఆ స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీ ఆ స్వామి వార్లను ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ



**కూకట్ పల్లి, మార్చి 27 (ప్రభాత సూర్య):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ బగ్ అమీర్ లోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయ సమీపంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర బీసీ నాయకుల జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు తెల్ల సుశీల ఆనందరావు జ్ఞాపకార్థం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు పానకం పంచడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంస్థ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర, రమణ పంతులు చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతు అధర్మాన్ని నిర్మూలించి ధర్మాన్ని స్థాపించిన శ్రీరాముడి పవిత్ర జన్మదినం మనందరికీ ఆనందోత్సవం ఆదర్శవంతమైన కుమారుడిగా సర్వగుణ సంపన్నుడైన భర్తగా కుటుంబ విలువలకు మార్గదర్శకుడిగా శ్రీరాముడు మనందరికీ యుగయుగాలుగా మనకు ఆదర్శప్రాయుడు ఆ దివ్య దంపతుల ఆశీస్సులు శేర్లింగంపల్లి నియోజకవర్గ వివేకానంద నగర్ డివిజన్ బగ్ అమీర్ ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఇంటా సుఖసంతోషాలు సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందిరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత్ సతీష్ కుమార్, బగ్ అమీర్ అధ్యక్షులు అల్లం మహేష్ కుమార్, దండే ప్రభు, అల్లం వెంకట్రావు, కొట్టే వేణు, శివ నాయుడు, కొట్టే మహేష్, శ్రీనివాస్ గుప్తా, గన్న రమేష్, శ్రీనివాస్ నాయుడు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ క్రిష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

సంస్థాన్ నారాయణపురం, మార్చి 27(ప్రభాత సూర్య) సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అల్లందేవిచెరువు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, శ్రీ ఆంజనేయ దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు, బంధుమిత్రులకు, గ్రామ ప్రజలకు, శ్రీ కృష్ణ యాదవ సంఘం అల్లందేవిచెరువు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి, సహకరించినటువంటి, గ్రామ ప్రజలకు, భక్తులకు, శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, శ్రీకృష్ణ యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు, భత్క శేఖర్, ఉపాధ్యక్షులు చిరగోని మహేష్, కార్యదర్శి జనిగల నరసింహా, కమిటీ సభ్యులు భత్క జంగయ్య, జనిగల నర్సింహ, చిరగోన...

## పేకాట ఆడుతున్న ఏడుగురు జూదగాళ్ళ అరెస్ట్




మిర్యాలగూడ మార్చి 27:-( ప్రభాత సూర్య) : నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖరరాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ పట్టణం బంగారిగడ్డ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం ఒక నివాస గృహంలో డబ్బులు పెట్టి పేకాట (జూదం) ఆడుతున్నట్లు సమాచారం రాగా మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య, ఎస్ఐ బి.రాంబాబు సిబ్బందితో కలిసి జూదరుల ఇంటిపై రైడ్ చేయగా, పట్టణానికి చెందిన ఏడుగురు పేకాటరాయుళ్ల నుండి జూదంలో పెట్టిన నగదు 9,213 రూపాయలు, 6 సెల్ఫోన్లు, 2 మోటార్ సైకిల్లు పేక ముక్కలను స్వాధీనం చేసుకొని, నిందితులు షేక్ హుస్సేన్, ఎండి.అజీజ్, షేక్ షఫీ, షేక్ ఇమ్రాన్, ఎండి. జమాల్ బాబా, షేక్ ఇమ్రాన్ అలియాస్ జగదీష్, వేముల ధనుంజయ్ లను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు. ఈ సంఘటన గురించి జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్ మిర్యాలగూడ పట్టణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ ప్రాంతాలలో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే ప్రజలు వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు గాని డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. దాడిలో పాల్గొన్న మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య, ఎస్ఐ బి.రాంబాబు, కానిస్టేబుల్స్ కళ్యాణ్, సయ్యద్ సమద్, రాజశేఖర్, అఖిల్, ఏడుకొండలులను మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు అభినందించారు.

## శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు

### జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, కూకట్ పల్లి మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



**కూకట్ పల్లి, మార్చి 27 (ప్రభాత సూర్య) :** శ్రీరామనవమి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ రామాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగద్గిరిగిట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, కూకట్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం, భక్తులకు శ్రీరాముని ఆశీర్వాదాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ పుణ్యదినాన సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధర్మం నెలకొనాలని కోరుకుంటూ, ప్రజల అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ గౌడ్, నరేష్ ముదిరాజ్, పొన్నాల నాగరాజు, విజయ్, క్రాంతి, జగన్, బాలరాజు, దీపక్, కృష్ణారెడ్డి, సంపత్, జనార్ధన్, శంకరయ్య, సిద్దయ్య, మున్నాభాయ్, దేవస్థాన కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## ఇందుర్తి మేటి చందాపురంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

ప్రభాత సూర్య, మర్రిగూడ : మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల సందడి మధ్య వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని అయితగొని యాదగిరి గౌడ్, అయితగొని రఘు గౌడ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ కార్యనిర్వాక అధ్యక్షులు నాగబండి నరసింహ, నాగబండి మురళి, అయితగొని యాదగిరి గౌడ్, అయితగొని రఘు గౌడ్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి






**మిర్యాలగూడ , మార్చి 27:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్టాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. దామరచర్ల మండలం కేశాపురం గ్రామ నివాసి వెంకటేశ్వర్లు(54) శుక్రవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో తన టీవీఎస్ ఎక్స్ఎల్ టీవం 05 ఎఫ్ఎ 2776 పై మిర్యాలగూడ వైపు వస్తుండగా, అదే దిశలో వస్తున్న టిప్పర్ వాహనం నం. టీ 0326 టీఎన్ 9134సి డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా నడిపి వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో తలకు మరియు శరీరానికి గాయాలకు గురయ్యాడు. వెంటనే అతన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మిర్యాలగూడకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు.

## బురాన్ దొడ్డిలో ఘనంగా సీతా రాముల కళ్యాణం

మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్బంగా సీతా రాముల కళ్యాణం ఆలయ ధర్మకర్త సీతారామరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వధువు సీతాదేవి తరపు బంధువులుగా లక్ష్మి మదన్ గోపాల్ దంపతులు, వరుడు రాముడు తరపు బంధువులుగా గౌతమి తేజస్ నాయుడు దంపతులు కలిసి సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. ఈ సీతారామ కళ్యాణ వేడుకలకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రామాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సకాలంలో పాత బకాయి పన్నులు చెల్లించాలి

### ఆస్తి పన్ను వసూళ్లపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష....




**రాయికల్: మార్చి 27:** రాయికల్ పట్టణంలో పాత పెండింగ్ బిల్లులు ఆస్తి పన్ను వసూళ్లపై శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించి, వసూళ్లను ఈనెల మార్చి 31వ తేదీ లోపు మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత పన్ను బకాయిలు ఉన్న యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి,మార్చి 31లోపు వసూలు చేయాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు ఇవ్వాలని అయినా పన్నులు చెల్లించనట్లయితే నల్ల కనెక్షన్ తొలగించాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని అన్ని మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మౌళిక సదుపాయాలు,పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో మున్సిపల్ ఆస్తి పన్నులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో ఆలేరును అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు మార్చి 27 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. ఆలేరు పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని, 2026--2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పట్టణ స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. “మన పట్టణ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలి. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం మన బాధ్యత” అని పేర్కొన్నారు. ప్రతి వార్డులో ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందుతున్న సేవలను వేగవంతం చేయడం, పారదర్శకత పెంచడం పై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించామని తెలిపారు. మున్సిపాలిటీ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి పన్నుల వసూళ్లను మెరుగుపరచడం, కొత్త ఆదాయ వనరులను అభివృద్ధి చేయడం అవసరమని సూచించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాకాల మౌనిక, జుకంటి సంపత్, బోట్ల సంపత్,యాట శివ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

**అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి.**



ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్దాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## ఆధ్యాత్మిక వాతావరణంలో సీతారాముల కళ్యాణం.

### కుటుంబంతో హాజరైన శ్రీనివాస్ బాబు.

**జయశంకర్ భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో,శుక్రవారం ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం వద్ద స్వామి వారి దివ్య కళ్యాణాన్ని కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యక్షంగా దర్శించుకున్నారు. కళ్యాణ వేడుకల సమయంలో హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే ఈ పవిత్ర వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఇలాంటి దైవ కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ ఉత్సవ కమిటీ మరియు గ్రామ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుక ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ వేడుకకు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కల్యాణ మహోత్సవానికి జోగాపూర్ గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాలైన ఎనగల్, రామరావుపల్లి, కిష్టంపేట గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ యువత మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. భక్తుల రాకతో జోగాపూర్ గ్రామం భక్తి పారవశ్యంమైంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.